# 50 ఏళ్ళ క్రితం చరిత్ర గతిని మార్చిన అలహాబాద్ హైకోర్టు తీర్పు!

## - ఎమర్జెన్సీ విధింపుకు దారితీసిన ఇందిరాగాంధీ అనర్హత పిటీషన్





భారత శక్తి ప్రత్యేక ప్రతినిధి, జూన్ 12:1975 జూన్ 12న ఉదయం 10 గంటలకు, జస్టిస్ జగన్మోహన్ లాల్ సిన్హా అలహాబాద్ హైకోర్టులోని కోర్టు నంబర్ 24కి చేరుకుని, కిక్కిరిసిన కోర్టు గదిలో తన సీటులో కూర్చున్నారు. ఆపై, అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీకి. భారతదేశ చరిత్ర గతిని మార్చే పరిణామాలకు దారి తీసే తీర్పును ఆయన ప్రకటించారు. 1971 ఎన్నికల్లో ఇందిరా గాంధీ చేతిలో ఓడిపోయిన తర్వాత, ప్రధానమంత్రి ఎన్నికల అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ కోర్టును ఆశ్రయించిన రాజ్ నారాయణ్ పిటిషన్‌ను అనుమతిస్తూ, జస్టిస్ సిన్హా ఇలా పేర్కొన్నారు:"ఈ పిటిషన్ అనుమతించబడింది. ప్రతివాది నంబర్ 1 అయిన శ్రీమతి ఇందిరా నెహ్రూ గాంధీ లోక్‌సభకు ఎన్నిక చెల్లదని ప్రకటించబడింది%ా% (ఇందిరా గాంధీ) తదనుగుణంగా ఈ ఉత్తర్వు జారీ అయిన తేదీ నుండి ఆరు సంవత్సరాల పాటు అనర్హురాలిగా ప్రకటించబడింది." స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిసారిగా, ఒక ప్రధానమంత్రి ఎన్నికను రద్దు చేశారు. నెలల క్రితం, కోర్టు గది మరొక మొదటిసారి చూసింది. ప్రధానమంత్రిని వరుసగా రెండు రోజులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు.ఆ తర్వాత జస్టిస్ సిన్హా ఆ ఉత్తర్వుపై సంతకం చేశారు.ఇది ఇందిరా గాంధీ అంతర్గత అత్యవసర పరిస్థితిని విధించడానికి రాజ్యాంగ నిబంధనలను అమలు చేయడంలో పరాకాష్టకు చేరుకుంది. 21 నెలల కాలం దేశవ్యాప్తంగా ప్రాథమిక హక్కులను అపూర్వంగా నిలిపివేయడం, అసమ్మతిని అణచివేయడం జరిగింది. ఒక వారం రోజు ఉదయం, అలహాబాద్ హైకోర్టులోని కోర్టు గది నంబర్ 24 నిర్ణయాత్మక క్షణాన్ని చూసింది, గదికి పొడవైన, టేకు తలుపులు మూసేశారు.కోర్టును సెలవుల కోసం మూసేసారు. సాధారణ పరిపాలనా పునర్నిర్మాణంలో భాగంగా గదిని ఇప్పుడు 'న్యాయ్ కక్ష్ లేదా కోర్టు గది 34'గా మార్చారు. హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న సీనియర్ న్యాయవాదులు, రెండవ అంతస్తు కోర్టు గదిని నిర్దిష్ట భద్రతా కారణాల దృష్ట్యా ఎంపిక చేశారని చెప్పారు. ప్రధానమంత్రి మార్చి 18, మార్చి 19, 1975లలో క్రాస్-ఎగ్జామినేషన్ కోసం కోర్టుకు హాజరవుతున్నందున, ఒక వైపు మాత్రమే తెరిచి ఉన్న కారిడార్ చివరిలో ఉన్న కోర్టు గదిని భద్రతా దృక్కోణం నుండి సురక్షితమైనదిగా పరిగణించారు. 1971 ఏప్రిల్ 24న, రాయ్ బరేలి లోక్‌సభ స్థానాన్ని ఆ సంవత్సరం ఉమ్మడి ప్రతిపక్ష అభ్యర్థిగా ఇందిరా గాంధీ చేతిలో ఓడిపోయిన సోషలిస్టు రాజ్ నారాయణ్, అప్పటి ప్రధానమంత్రి ఎన్నికలలో అక్రమాలు, ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ ఎన్నికల ఫలితాన్ని సవాలు చేశారు. పిటిషన్ దాఖలు చేసినప్పుడు, ఎవరూ దానిని పట్టించుకోలేదు. ఈ పిటిషన్‌ను మొదట హైకోర్టు చివరి బ్రిటిష్ న్యాయమూర్తి జస్టిస్ విలియం బ్రూమ్ ముందు ఉంచారు. కానీ బ్రూమ్ డిసెంబర్ 1971లో పదవీ విరమణ చేశారు, ఆ తర్వాత అది కనీసం రెండు వేర్వేరు బెంచ్‌లకు వెళ్లింది. జస్టిస్ బి ఎన్ లోకూర్ (సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి మదన్ బి లోకూర్ తండ్రి), జస్టిస్ కె ఎన్ శ్రీవాస్తవ. కానీ వారి పదవీ విరమణల కారణంగా 1975 ప్రారంభంలో పిటిషన్‌ను జస్టిస్ సిన్హాకు అప్పగించారు.ఫిబ్రవరి 12, 1975న మౌఖిక సాక్ష్యాల రికార్డింగ్ ప్రారంభమైనప్పుడు, కోర్టు గదిలో ఇరువైపులా అనేక మంది ఉన్నత స్థాయి సాక్షులు ఉన్నారు. అప్పటి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు పి ఎన్ హక్సర్ ఇందిరా గాంధీ తరపున హాజరయ్యారు. రాజ్ నారాయణ్ తరపున వాదించిన ఎల్ కె అద్వానీ (అప్పటి భారతీయ జనసంఘ్ అధ్యక్షుడు), కర్పూరీ ఠాకూర్ (బీహార్ మాజీ ముఖ్యమంత్రి), ఎస్ నిజలింగప్ప (కాంగ్రెస్-ఓ అధ్యక్షుడు). ఇందిరా గాంధీ తరపున ఎస్ సి ఖరే వాదించగా, రాజ్ నారాయణ్ తరపున శాంతి భూషణ్, ఆర్ సి శ్రీవాస్తవ న్యాయవాదులు. అప్పటి యుపి అడ్వకేట్ జనరల్ ఎస్ ఎన్ కాకర్ రాష్ట్ర ప్రభుత్వం తరపున, భారత ప్రభుత్వం తరపున భారత అటార్నీ జనరల్ నిరేన్ దే భారత ప్రభుత్వం తరపున హాజరయ్యారు. అన్ని వివరాల ప్రకారం, జస్టిస్ సిన్హా రావడానికి దాదాపు గంట ముందు, ఉదయం 9 గంటలకే ప్రజలు కోర్టు కాంప్లెక్స్‌లోకి గుమిగూడారు.కోర్టులో హాజరైన వారిలో ఆ కాలంలోని ప్రముఖ న్యాయవాదులు, రాజకీయ ప్రముఖులు %-% ప్రతిపక్ష నాయకులు మధు లిమాయే, శ్యామ్ నందన్ మిశ్రా (తరువాత విదేశాంగ మంత్రి అయ్యారు), రబీ రే (తరువాత లోక్‌సభ స్పీకర్ అయ్యారు)బీ మరోవైపు, ఇందిరా గాంధీ కుమారుడు రాజీవ్ గాంధీ, కోడలు సోనియా గాంధీ ఉన్నారు. సాక్షి పెట్టెలో నిలబడటం సాధారణ ఆచారం అయితే, ఇందిరా గాంధీకి న్యాయమూర్తితో సమాన స్థాయిలో ఉండేలా ఎత్తైన వేదికపై కుర్చీని విధంగా ఏర్పాటు చేశారనేది ఇప్పుడు కోర్టు చరిత్రలో భాగమైన సంఘటన.ఇందిరా గాంధీ న్యాయవాది ఎస్.సి. ఖరే జస్టిస్ సిన్హాను ఢిల్లీలో ఆమె సాక్ష్యాలను తీసుకునే కమిషన్‌ను ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు.

కానీ సిన్హా దానిని తిరస్కరించారు. కొన్ని రోజుల తర్వాత, వాదనలు ముగిసి, మే 23, 1975న కోర్టు వేసవి సెలవులకు మూసివేయబడింది. తన పుస్తకం ది కేస్ దట్ షుక్ ఇండియా: ది వెర్డిక్ట్ దట్ లీడ్ టు ది ఎమర్జెన్సీలో, ప్రశాంత్ భూషణ్ తండ్రి శాంతి భూషణ్ (రాజ్ నారాయణ్ తరపు న్యాయవాదిగా పనిచేసి, తరువాత కేంద్ర న్యాయ మంత్రిగా మారారు). మే 23 తర్వాత జస్టిస్ సిన్హా ఎదుర్కొన్న అనేక ఒత్తిళ్ల గురించి రాశారు. "తీర్పులోని విషయాలను తెలుసుకోవడానికి సిఐడి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను నియమించారు" అని ప్రశాంత్ భూషణ్ రాశారు. సిఐడి స్లూత్‌లు జస్టిస్ సిన్హా స్టెనో మన్నా లాల్ ఇంటికి రెండు సార్లు సందర్శించారని కూడా ప్రశాంత్ భూషణ్ రాశారు. తీర్పు రాసిన మూడు వారాల తర్వాత, జస్టిస్ సిన్హా ఇంట్లోనే తాళం వేసుకున్నారని చెబుతారు. సందర్శకులు, ఫోన్ చేసేవారికి ఆయన ఉజ్జయినిలో తన అన్నయ్య ప్రొఫెసర్‌ను చూడటానికి వెళ్లారని చెప్పారు.తీర్పుకు ముందు రోజు రాత్రి, జస్టిస్ సిన్హా తన స్టెనో మన్నా లాల్‌ను హైకోర్టు భవనం పక్కన ఉన్న బంగ్లా నంబర్ 10లో బస చేయడానికి ఏర్పాటు చేశారని భూషణ్ రాశారు. అప్పటి నుండి ఆ బంగ్లా కూల్చివేసి, దాని స్థానంలో హైకోర్టు సముదాయంలో భాగమైన బహుళ అంతస్తుల భవనం నిర్మించారు. 2020లో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన జస్టిస్ సిన్హా ముగ్గురు కుమారులలో రెండవవాడు అయిన జస్టిస్ విపిన్ సిన్హా తీర్పుకు ముందు, తరువాత రోజుల్లో కుటుంబం ఎదుర్కొన్న ఒత్తిడిని గుర్తుచేసుకున్నారు. "నేను అప్పుడు 11వ తరగతి చదువుతున్నాను. ఆ రోజులు మాకు చాలా కష్టంగా ఉండేవి. మాకు చాలా బెదిరింపు కాల్స్ వచ్చాయి.ఎంతగా అంటే మా తండ్రి ఫోన్‌కు సమాధానం చెప్పడానికి మేము అనుమతించలేదు." 1968లో తన ప్రాక్టీస్‌ను ప్రారంభించి, జూన్ 12, 1975న కోర్టు గదిలో ఉన్న అలహాబాద్ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ శంభునాథ్ శ్రీవాస్తవ జస్టిస్ సిన్హా తీర్పు తర్వాత ఆ క్షణాలను గుర్తుచేసుకున్నారు. "కొంతమంది ఆశ్చర్యపోయారు, మరికొందరు షాక్ అయ్యారు. ఇందిరా గాంధీ న్యాయవాది ఖరే వెంటనే కాళ్ళులకు దిగారు. ఆయన మేనల్లుడు, జూనియర్ అయిన వి ఎన్ ఖరే (తరువాత సిజెఐ అయ్యారు) తన చేతివ్రాతతో స్టే దరఖాస్తును రూపొందించారు, ఆ తర్వాత జస్టిస్ సిన్హా తన తీర్పుపై 20 రోజుల పాటు స్టే మంజూరు చేశారు. అంతా చాలా తొందరగా జరిగింది, స్టే దరఖాస్తును టైప్ కూడా చేయలేదు" అని జస్టిస్ శ్రీవాస్తవ చెప్పారు.1980లో అలహాబాద్ హైకోర్టు నుండి తన ప్రాక్టీస్‌ను ప్రారంభించిన సీనియర్ న్యాయవాది, మాజీ అదనపు సొలిసిటర్ జనరల్, ప్రస్తుతం యుపి అదనపు అడ్వకేట్ జనరల్ అశోక్ మెహతా జస్టిస్ సిన్హా తన తీర్పుతో వదిలిపెట్టిన వారసత్వం గురించి మాట్లాడుతున్నారు."జస్టిస్ సిన్హా , జస్టిస్ హెచ్ ఆర్ ఖన్నా (ఎమర్జెన్సీ అమలులో ఉన్నప్పుడు కూడా వ్యక్తి జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛలు విడదీయరానివని ఏకైక భిన్నాభిప్రాయ తీర్పును ఇచ్చిన) న్యాయమూర్తులతో సరిపోల్చగల న్యాయమూర్తులు చాలా తక్కువ. ఎన్నికల పిటిషన్ కోర్టు ముందుకు వచ్చినప్పుడల్లా, మన మనసులోకి వచ్చే మొదటి విషయం రాజ్ నారాయణ్ %-% ఇందిరా గాంధీ. అలహాబాద్ హైకోర్టులో మనం గర్వపడాల్సిన విషయం ఇదే." యాభై సంవత్సరాల తర్వాత, కోర్టు గది నంబర్ 24లో ఆ రోజు గురించి సాక్ష్యమివ్వగలిగేవారు చాలా తక్కువ. మార్చి 2008లో మరణించిన జస్టిస్ సిన్హా, ఆగస్టు 1996లో ఓ విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తన తీర్పు గొప్పతనాన్ని తక్కువగా అంచనా వేస్తూ, "నాకు, ఇది మరే ఇతర విషయం లాంటిది. నేను తీర్పు ఇచ్చిన వెంటనే నా పని ముగిసింది" అని పేర్కొన్నారు. అయినప్పటికీ, జస్టిస్ సిన్హాను దగ్గరగా తెలిసిన వారి ప్రకారం, ఆ రోజు ఒకటి కంటే ఎక్కువ 'తీర్పులు' జరిగాయి. జస్టిస్ సిన్హా కుటుంబ స్నేహితుడు, సీనియర్ న్యాయవాది గోపాల్ స్వరూప్ చతుర్వేది మాట్లాడుతూ, జస్టిస్ సిన్హా రెండు ఉత్తర్వులను సిద్ధం చేశారని %-% ఒకటి రాజ్ నారాయణ్ పిటిషన్‌ను అనుమతిస్తూ, మరొకటి దానిని కొట్టివేస్తూ. కేసు యొక్క అత్యంత ఉన్నతమైన స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని, రెండవ పిటిషన్ తీర్పును ఏవిధంగా ఉంటుందో ముందే తెలుసుకొనేందుకు ప్రయత్నిస్తున్న వారిని తప్పుదోవ పట్టించేందుకు అని చెప్పారు.

# ప్రభుత్వ బడులోనే నాణ్యమైన విద్య : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జూన్ 12:జిల్లాలోని అన్ని గ్రామాలలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు.గురువారం అందోల్ మండలం నేరడి గుంట, వట్టిపల్లి మండలం గట్టుపల్లి లో నిర్వహించిన అంగన్వాడి బాట బడిబాట కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా గ్రామ పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.జిల్లాలో 1249 ప్రభుత్వ పాఠశాలలో ఉన్నట్లు వీటిలో నైపుణ్యం గల 5248 మంది ఉపాధ్యాయులు ఉన్నారు అన్నారు. వీటితోపాటు జిల్లాలో బాలికల కోసం ప్రత్యేకంగా22 కస్తూరిబా పాఠశాలను, పది ఆదర్శ పాఠశాలలు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనరునాటి గురుకుల పాఠశాలలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మెరుగైన వసతుల కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో ప్రారంభానికి ముందే అన్ని రకాల వసతులు కల్పించినట్లు తెలిపారు.జిల్లాలో ఒకటో తరగతి నుండి మూడో తరగతి వరకు వెనుకబడిన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం కోసం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు పాఠశాలలో మౌలిక వసతుల మెరుగు కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు రెండు జతలు స్కూల్ యూనిఫామ్ దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులతో పాటు నైపుణ్యం గల ఉపాధ్యాయులు ఉన్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 732211 పాఠ్యపుస్తకాలకు గాను715161 పాఠ్య పుస్తకాలు జిల్లాలోని అన్ని పాఠశాలలకు సరఫరా అయినట్లు తెలిపారు. జిల్లాలో అక్షర సితార శాతం పెంపు కోసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా జిల్లాలో అక్షర సత పెంపు కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 64.08 శాతం అక్షరాస్యత పెంచే క్రమంలో జిల్లాలోని 18, 447 మహిళా సంఘాల నుండి 55371 మంది సభ్యులను నిరక్షరాస్యులుగా గుర్తించడం జరిగింది అన్నారు వారిని టార్గెట్ గ్రూపులుగా నేస్తమా ఎనిమిది వందల తొంబై మంది విలేజ్ ఆర్గనైజేషన్ వాలంటీర్లను ఏర్పాటు చేశారు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డీపీఎం ఎపిఎం సుశీల సహకారంతో వారిని అక్షరాస్యులుగా మార్చడానికి వైద్యున విద్యాపీఠం నుండి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు బడిబాట కార్యక్రమంలో అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి నెల మొదటి శుక్రవారం అన్ని పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ పాఠశాల విద్యార్థులకు ప్రీ ప్రైమరీ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రీ ప్రైమరీ విద్యతోపాటు పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. మూడు సంవత్సరాల వయసు లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించి వారి ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు ప్రీ ప్రైమరీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, పి డి మెప్మా గీత, ఆర్ డి ఒ పాండు, మార్కెటింగ్ చైర్మన్ జగమోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీలకు రక్షణ, న్యాయం అందించగలది కాంగ్రెస్ మాత్రమే: కొత్తగా నియమితులైన టిపిసిసి ఆఫీస్ బేరర్లు

హైదరాబాద్, జూన్ 12(భారత శక్తి): తెలంగాణలో మైనారిటీలకు న్యాయం, రక్షణ మరియు నిజమైన సాధికారతను నిర్ధారించే దార్శనికత, నిబద్ధత మరియు ట్రాక్ రికార్డ్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) సీనియర్ ముస్లిం నాయకులు గురువారం నొక్కి చెప్పారు.గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, కొత్తగా నియమితులైన %బూజజ% ఉపాధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దాని సమ్మిళిత పాలన మరియు మైనారిటీల సామాజిక-ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా చారిత్రాత్మక సంక్షేమ కార్యక్రమాలను ప్రశంసించారు.ఈ సంభాషణను



%బూజజ% అధికారిక ప్రతినిధి సయ్యద్ నిజాముద్దీన్ నిర్వహించారు, ఆయన మీడియా మరియు కొత్తగా నియమితులైన ముస్లిం ఆఫీస్ బేరర్ల మధ్య సంభాషణకు దోహదపడ్డారు. పాల్గొన్న వారిలో ప్రముఖులు %బూజజ% ఉపాధ్యక్షులు నవాబ్ ముజాహిద్ ఆలం ఖాన్ మరియు అఫ్సర్ యూసుఫ్ జై, ప్రధాన కార్యదర్శులు మొహమ్మద్ అబ్దుల్ ఫహీమ్, మొహమ్మద్ అసదుద్దీన్, రహమత్ హుస్సేన్ మరియు మొహమ్మద్ సబీర్ అలీ.ఈ సందర్భంగా సయ్యద్ నిజాముద్దీన్ మాట్లాడుతూ, మైనారిటీ హక్కులను పరిరక్షించడం మరియు సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడంలో కాంగ్రెస్ పార్టీకి వారసత్వం ఉందని అన్నారు. టిపిసిసిలో కొత్తగా నియమితులైన ముస్లిం నాయకులు తమతో పాటు సంవత్సరాల అట్టడుగు స్థాయి అనుభవాన్ని మరియు సామాజిక నిబద్ధతను తీసుకువస్తున్నారని, వారి ఉన్నతికి సమాజంలోని ప్రతి వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ అంకితభావం ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. "మైనారిటీ సంక్షేమం గురించి మాట్లాడటమే కాకుండా, విధానం, బడ్జెట్ మరియు రాజకీయ సాధికారత ద్వారా వాస్తవానికి దానిని అందించే ఏకైక పార్టీ కాంగ్రెస్" అని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, గత పాలనలో విశ్వాసం కోల్పోయిన మైనారిటీలలో, ముఖ్యంగా యువతలో ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించడంలో చురుగ్గా వ్యవహరిస్తోందని నిజాముద్దీన్ అన్నారు. మైనారిటీ స్వయం ఉపాధి పథకాలకు రూ. 840 కోట్లు కేటాయించడం వేలాది మంది నిరుపేద కుటుంబాల ఆర్థిక భవిష్యత్తును పునర్నిర్వచించగల పరివర్తనాత్మక దశ అని ఆయన నొక్కి చెప్పారు.ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు మరియు మైనారిటీలలో గందరగోళం సృష్టించడమే లక్ష్యంగా ఇటువంటి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. "తెలంగాణ లౌకిక, సమ్మిళిత పాలనపై కొత్త దృష్టిని కేంద్రీకరిస్తుందనే వాస్తవాన్ని ఎంత తప్పుడు సమాచారం దాచలేవు. కాంగ్రెస్ ప్రభుత్వం మత సామరస్యాన్ని కాపాడుకోవడానికి కట్టుబడి ఉంది మరియు సమాజాన్ని విభజించే ఏ ప్రయత్నాన్ని సహించదు" అని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైనారిటీల సంక్షేమానికి నిజమైన నిబద్ధతను ప్రదర్శించారని, వాగ్దానాలను నిర్దిష్ట చర్యలుగా మార్చారని నాయకులు అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి మైనారిటీ సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌ను రికార్డు స్థాయిలో రూ. 3,591 కోట్లకు పెంచిందని - ఇది మునుపటి కేటాయింపుల కంటే గణనీయమైన పెరుగుదల అని వారు ఎత్తి చూపారు. "ఇది కేవలం ఒక సంకేత సంకేతం కాదు, ముస్లిం సమాజం యొక్క దీర్ఘకాలిక నిర్లక్ష్యాన్ని పరిష్కరించడానికి రాజకీయ సంకల్పానికి స్పష్టమైన సంకేతం" అని ముజాహిద్ ఆలం ఖాన్ అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రూ. 840 కోట్లు కేటాయించడం గురించి చర్చించిన ముఖ్యాంశాలలో ఒకటి. "భారతదేశంలో మరే ఇతర ప్రభుత్వం మైనారిటీల స్వయం ఉపాధి మరియు ఆర్థిక సాధికారత కోసం ప్రత్యేకంగా ఇంత పెద్ద మొత్తాన్ని కేటాయించలేదు. మైనారిటీ యువత ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడంలో కాంగ్రెస్ తీవ్రంగా ఉందని ఇది రుజువు" అని అఫ్సర్ యూసుఫ్ జై అన్నారు.మైనారిటీ వర్గాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చిన సంక్షేమ చర్యల శ్రేణిని నాయకులు మరింత వివరించారు. వీటిలో పేదలకు ఇందిరమ్మ గృహాల పునరుద్ధరణ, ఉచిత సన్న బియ్యం పంపిణీ, రూ. 500కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు మరియు అర్హత కలిగిన గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఉన్నాయి. "గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా, ప్రతి సంక్షేమ పథకం అందరినీ కలుపుకునేలా కాంగ్రెస్ హామీ ఇస్తోంది. మైనారిటీలను ఓటు బ్యాంకుగా కాకుండా, తెలంగాణ అభివృద్ధిలో సమాన భాగస్వాములుగా పరిగణిస్తున్నారు" అని మొహమ్మద్ అబ్దుల్ ఫహీమ్ అన్నారు.

ప్రతిపక్ష పార్టీల విమర్శలకు ప్రతిస్పందిస్తూ, కొత్తగా నియమితులైన ఆఫీస్ బేరర్లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కించపరిచే దురుద్దేశపూరిత ప్రచారంగా అభివర్ణించిన దానిని ఖండించారు. "కాంగ్రెస్ నేతృత్వంలోని సంక్షేమ కార్యక్రమాల ప్రజాదరణతో ప్రతిపక్షం విరుచుకుపడింది మరియు నిరాధారమైన ఆరోపణలకు పాల్పడుతోంది. నిజం ఏమిటంటే, కాంగ్రెస్ తన వాగ్దానాలను నిజాయితీ మరియు పారదర్శకతతో నెరవేరుస్తోంది" అని మహమ్మద్ అసదుద్దీన్ అన్నారు.మత హింసకు వ్యతిరేకంగా ప్రభుత్వం దృఢమైన వైఖరిని నాయకులు నొక్కిచెప్పారు. "కాంగ్రెస్ ఎల్లప్పుడూ లౌకికవాదం మరియు సామాజిక సామరస్యం కోసం నిలబడింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మత శాంతికి విఘాతం కలిగించే ఏవైనా ప్రయత్నాలపై వేగంగా మరియు బలమైన చర్యలు తీసుకుంటోంది. ఎక్కడ సంఘటనలు జరిగినా, సత్వర చర్యలు తీసుకుంటారు'' అని రహమత్ హుస్సేన్ పేర్కొన్నారు.ముగింపులో, టీపీసీసీ ముస్లిం నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై మరియు తెలంగాణలోని మైనారిటీ వర్గాలలో శాశ్వత మార్పు తీసుకురావగల సామర్థ్యంపై తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటించారు. న్యాయం, సాధికారత మరియు సమాన అవకాశాల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని మరియు ఐక్యంగా ఉండాలని వారు సమాజానికి పిలుపునిచ్చారు."టోకెనిజం సమయం ముగిసింది. కాంగ్రెస్ పాలనలో, మైనారిటీలు కేవలం వినబడటమే కాదు - వారికి అధికారం కల్పిస్తున్నారు" అని మహమ్మద్ సబీర్ అలీ అన్నారు.

# ఘనంగా స్టెల్లా మెరిస్ ఆహ్వాన వేడుకలు



బూర్గంపాడు, జూన్ 12 (భారతశక్తి): మండల పరిధిలో మొరంపల్లి బంజర్ లో స్టెల్లా మెరిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా గురువారం ఆహ్వాన వేడుకలు జరిగాయి. ముందుగా దేశభక్తి పాటలతో పిల్లల నృత్యాలతో అందరినీ ఆకర్షించే రీతిగా ఈ ఆహ్వాన వేడుకలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 12న పాఠశాలలను పున ప్రారంభించిన సంగతి అందరికీ తెలిసిన విషయమే.

ఈ సందర్భంగా స్టలామెరిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో అంగరంగ వైభవంగా పిల్లల తల్లిదండ్రులను గౌరవిస్తూ ఆకట్టుకొనే రీతిలో ఆహ్వాన వేడుకలు జరిగాయి. స్టెల్లా మెరిసే యొక్క ప్రత్యేకతలు చక్కని ఆహ్లాదకరమైన ప్రదేశంలో పాఠశాలను నిర్మించడం జరిగింది. క్రమశిక్షణకు మారుపేరు స్టెల్లా మేరీస్ పాఠశాల అని చెప్పవచ్చు.

ఈ సందర్భంగా స్టల్లమెరిస్ ప్రిన్సిపాల్ సిస్టర్ సుమలత మాట్లాడుతూ మండల ప్రజలు పాఠశాలకు సహకరిస్తూ, వారు చూపిస్తున్న ప్రేమధారణ స్టెల్లా మెరిస్ పాఠశాలకు గత సంవత్సరము అన్ని విధాలుగా తల్లిదండ్రులకు, ప్రజలందరికీ పరోక్షంగా ప్రత్యక్షంగా సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. పిల్లలు ఆడుకోటానికి చక్కని ఆటల స్థలము కంప్యూటర్ పరికరములు, పిల్లలు స్కూల్లో అడుగుపెట్టిన మొదలు వారి ఇంటికి వెళ్లే వరకు ఇంగ్లీషులోనే మాట్లాడుతూ చక్కని నైపుణ్యత గల ఉపాధ్యాయులు,ఉపాధ్యాయునిరాలు కలిగి మంచి విద్యను అందిస్తున్న టీచర్స్, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రతిదీ ఇంగ్లీష్ లోనే వారికి నేర్పిస్తూ జాగ్రత్తగా చూసుకోవడం టీచర్ల నైపుణ్యం. ప్రతి ఒక్కరు సహకరిస్తున్న విధానాన్ని బట్టి స్టెల్లా మెరిసే యాజమాన్యం తరపున ఈ సమయంలో ప్రిన్సిపాల్ సిస్టర్ సుమలత అందరికీ అభినందనలు తెలియజేశారు. ఎల్లప్పుడూ మీ ప్రేమాధారణ మీ సహకారము స్టెల్లా మేరీస్ పాఠశాల యందు చూపించాలని యాజమాన్యం తరుపున మనసు పూర్తిగా కోరారు.

# ఏదైనా ప్రత్యేకంగా చేయడానికి ఇదే సరైన సమయం: గౌతమ్ గంభీర్

: టీమ్ఇండియా, ఇంగ్లండ్ మధ్య జూన్ 20 నుంచి అయిదు టెస్ట్‌మ్యాచ్‌ల సిరీస్ జరగనుంది. భారత జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా, రిషభ్ పంత్ ( వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. రోహిత్ శర్మ (, విరాట్ కోహ్లీ , రవిచంద్రన్ అశ్విన్ ( రిటైర్మెంట్లతో సీనియర్లు లేకుండానే గిల్ సేన ఇంగ్లండ్‌తో తలపడనుంది. ఈ నేపథ్యంలో ఏదైనా ప్రత్యేకంగా చేసి తమను తాము నిరూపించుకోవడానికి యువ ఆటగాళ్లకు ఇదే సరైన సమయం అని టీమ్ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ అన్నాడు.



'ప్రస్తుతం మనం ఉన్న స్థితిని రెండు కోణాల్లో చూడొచ్చు. మొదటిది.. మనం ముగ్గురు అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళు ( (రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్) లేకుండా బరిలోకి దిగుతున్నాం. రెండో కోణం.. దేశం కోసం ప్రత్యేకంగా ఏదైనా చేయడానికి మన చేతుల్లో అద్భుతమైన అవకాశం ఉంది. ఈ బృందంలో.. ఆకాంక్ష, అభిరుచి, ప్రత్యేకంగా ఏదైనా చేయాలనే నిబద్ధత ఉందని నేను భావిస్తున్నాను. మనం త్యాగాలు చేస్తే.. మనం కంఫర్ట్ జోన్ల నుంచి బయటకు వస్తే.. మనం పోరాడటం ప్రారంభిస్తే.. ప్రతి సెషన్, ప్రతి గంట, ప్రతి బంతినీ మనం చిరస్మరణీయంగా మలుచుకోగలం. దాన్ని ఈరోజు నుంచే ప్రారంభించండి. దేశం కోసం ఆడటం కంటే పెద్ద గౌరవం మరొకటి లేదు' అని గంభీర్ భారత జట్టుతో అన్నాడు.

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇంగ్లండ్ టూర్‌కు ముందు ఐపీఎల్ మధ్యలో టెస్ట్ ఫార్మాట్‌కు తమ రిటైర్మెంట్లను కొద్ది రోజుల వ్యవధిలో ఒకరి తర్వాత మరొకరు ప్రకటించారు. అంతకుముందు ఆస్ట్రేలియా టూర్ మధ్యలో రవిచంద్రన్ అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు.



# డబ్ల్యూటీసీ ఫైనల్.. రెండో రోజు మొదలైన ఆట

లార్డ్స్: దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ ఆసక్తికరంగా మొదలైంది. తొలి రోజు బౌలర్ల హవా కొనసాగడంతో ఒక్క రోజే ఏకంగా 14 వికెట్లు కూలాయి. రబాడ (5/51) విజృంభించడంతో ఆస్ట్రేలియా 212 పరుగులకే ఆలౌటైంది. ఆస్ట్రేలియా పేసర్లు కూడా చెలరేగడంతో తొలి రోజు ఆట ముగిసేసరికి దక్షిణాఫ్రికా 43/4తో కష్టాల్లో పడింది. దీంతో తొలిరోజు ఆసీస్.. పైచేయి సాధించినట్లయింది. ఈ నేపథ్యంలో రెండో రోజు ఆట మొదలైంది. తెంబా బావుబా (3బి), డేవిడ్ బెడింగ్‌హామ్ (8బి) క్రీజులో ఉన్నారు. నేడు దక్షిణాఫ్రికా బ్యాటుతో ఏ మేర పోరాడుతుందన్న దానిపైనే మ్యాచ్ గమనం ఆధారపడి ఉంది.



# శుభ్‌మన్ గిల్ బ్యాట్‌పై 'ప్రిన్స్'..

టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ ( రిటైర్మెంట్ ప్రకటించిన అనంతరం శుభ్‌మన్ గిల్ భారత టెస్టు జట్టు సారథ్య బాధ్యతలు స్వీకరించాడు. జూన్ 20 నుంచి ఇంగ్లండ్, టీమ్ఇండియా ) మధ్య అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ నిర్వహించిన పోటోషూట్ చిత్రాలను తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ చిత్రాల్లో గిల్ బ్యాట్‌పై ఎంఆర్ఎఫ్ లోగోతో పాటు అభిమానులు ముద్దుగా పిలుచుకునే 'ప్రిన్స్' అనే ట్యాగ్ కనిపించింది.

అయితే దీనిపై సోషల్ మీడియాలో పలు విమర్శలు వస్తున్నాయి. విరాట్ కోహ్లీని అభిమానులు 'కింగ్' అని, సచిన్ తెందూల్కర్‌ను 'గాడ్' అని పిలుస్తుంటారు. కానీ వారు ఎప్పుడూ తమ బ్యాట్‌లపై ఫ్యాన్స్ ఇచ్చి ట్యాగ్‌లను ఉపయోగించలేదు. గిల్ మాత్రం 'ప్రిన్స్' అని తన బ్యాట్ మీద రాసుకున్నాడంటూ గిల్‌ను తప్పుబడుతూ కొందరు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. 'శుభ్‌మన్ గిల్‌కు స్వీయ వ్యామోహం ఎక్కువగా ఉంది. అతడి అయిదేళ్ల కెరీర్‌లో విదేశాల్లో ఒక్క సెంచరీ కూడా లేదు. టెస్ట్ యావరేజ్ 35 కన్నా తక్కువగా ఉంది. సెనా (ప్ర కూడా మంచి రికార్డు లేదు.' "సచిన్ తెందూల్కర్ తన బ్యాట్ మీద ఎప్పుడూ 'గాడ్' అని రాసుకోలేదు. అలాగే విరాట్ కోహ్లీ కూడా 'కింగ్' అనే ట్యాగ్ ఉన్న బ్యాట్‌తో ఆడలేదు. బాగా ఆడితే దిగ్గజాల నుంచే ట్యాగ్స్ వస్తాయి. కానీ సోషల్ మీడియా నుంచి కాదు'' అని పలువురు క్రికెట్ అభిమానులు తమ సామాజిక మాధ్యమ ఖాతాల్లో పోస్టులు పెట్టారు.

# లార్డ్స్‌లో బౌలర్ల హవా

లండన్ లార్డ్స్‌లో బౌలర్లదే హవా. జీవమున్న పిచ్‌పై ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో తొలి రోజు ఏకంగా 14 వికెట్లు కూలాయి. రబాడ సూపర్ బౌలింగ్‌తో ఆస్ట్రేలియా 212 పరుగులకే ఆలౌటైంది. కానీ ఆ జట్టే మొదటి రోజును సంతోషంగా ముగించింది. కారణం దక్షిణాఫ్రికా తడబ్యాటే. తమ పేసర్లు విజృంభించడంతో 43/4తో ప్రత్యర్థిని చిక్కుల్లోకి నెట్టిన ఆసీస్.. పైచేయి సాధించింది. రెండో రోజు దక్షిణాఫ్రికా బ్యాటుతో ఏమేర పోరాడుతుందన్నదానిపైనే మ్యాచ్ గమనం ఆధారపడి ఉంది.



ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ ఆసక్తికరంగా మొదలైంది. రబాడ (5/51), యాన్సెన్ (3/49) ధాటికి మొదట ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 212 పరుగులకే ఆలౌటైంది. వెబ్‌స్టర్ (72బీ 92 బంతుల్లో 11ఐ4), స్మిత్ (66బీ 112 బంతుల్లో 10ఐ4) విలువైన ఇన్నింగ్స్‌తో ఆ జట్టును ఆదుకున్నారు. బ్యాటుతో దక్షిణాఫ్రికా మరింతగా తడబడింది. తొలి రోజు, బుధవారం ఆట ముగిసే సమయానికి 43 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. బవుమా (3), బెడింగ్‌హామ్ (8) క్రీజులో ఉన్నారు. స్టార్క్ రెండు వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుతానికైతే స్పష్టంగా ఆస్ట్రేలియాదే పైచేయి. ఫాస్ట్‌బౌలర్లు గొప్పగా బౌలింగ్ చేస్తున్న నేపథ్యంలో ఆ జట్టు మంచి ఆధిక్యం సాధించకుండా అడ్డుకోవడం దక్షిణాఫ్రికా సవాలే.

దక్షిణాఫ్రికా తడబాటు: ఆస్ట్రేలియాను తక్కువ స్కోరుకే ఆలౌట్ చేసినా.. దక్షిణాఫ్రికా తొలి రోజును నిరాశగానే ముగించింది. బ్యాటుతో ఆ జట్టు కంగారూల కంటే ఎక్కువగా తడబడింది. ఓపెనర్లిద్దరినీ ఔట్ చేయడం ద్వారా దక్షిణఫ్రికాను స్టార్క్ గట్టి దెబ్బతీశాడు. తొలి ఓవర్లోనే ఓ చక్కని ఇన్‌స్వింగింగ్ డెలివరీతో మార్‌క్రమ్ (0)ను బౌల్డ్ చేసిన అతడు.. కాసేపటి తర్వాత మరో ఓపెనర్ రికిల్టన్ (16)ను వెనక్కి పంపాడు. ఔట్‌స్వింగర్‌ను ఆడబోయిన రికిల్‌టన్ ఎడ్జ్‌తో తొలి స్లిప్‌లో ఖవాజాకు క్యాచ్ ఇచ్చాడు. ముల్డర్ (6)ను కమిన్స్.. స్టబ్స్ (2)ను హేజిల్‌వుడ్ ఔట్ చేయడంతో దక్షిణాఫ్రికా 30/4తో కష్టాల్లోకి కూరుకుపోయింది. కెప్టెన్ బవుమా, బెడింగ్‌హామ్ మరో వికెట్ పడకుండా రోజును ముగించారు. కానీ బవుమా క్రీజులో చాలా కష్టపడ్డాడు. ఎదుర్కొన్న 31వ బంతికి గానీ అతడు ఖాతా తెరవలేకపోవడం గమనార్హం.

కంగారూలకు కళ్లెం: అంతకుముందు కంగారూల జట్టు బ్యాటుతో తడబడింది. మబ్బుపట్టిన వాతావరణంలో దక్షిణాఫ్రికా కెప్టెన్ బవుమా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోగా.. అతడి నిర్ణయం సరైందేనని నిరూపిస్తూ రబాడ, యాన్సెన్ కొత్త బంతితో విజృంభించారు. సీమ్, స్వింగ్‌కు సహరిస్తున్న పిచ్‌పై ఆసీస్ బ్యాటర్లను హడలెత్తించారు. ఈ పేసర్ల ధాటికి ఆస్ట్రేలియా లంచ్ వేళకు 67 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి చిక్కుల్లో పడింది. మూడు మెయిడెన్ ఓవర్లతో బౌలింగ్ దాడిని ఆరంభించిన దక్షిణాఫ్రికా.. ఆసీస్ ఓపెనర్లను ఒత్తిడిలోకి నెట్టింది. పదునైన పేస్‌తో బ్యాటర్లను పరీక్షించిన రబాడ.. ఏడో ఓవర్లో ఖవాజా (0)ను ఔట్ చేయడం ద్వారా ఆసీస్ పతనాన్ని ఆరంభించాడు. ఫోర్త్ స్టంప్‌పై బంతిని ఆడబోయిన ఖవాజా.. తొలి స్లిప్‌లో బెడింగ్‌హామ్‌కు దొరికిపోయాడు. రబాడ.. అదే ఓవర్లో సీమ్‌ను ఉపయోగించుకుంటూ గ్రీన్ (4)నూ వెనక్కి పంపి కంగారూలను గట్టి దెబ్బతీశాడు. గ్రీన్ ఎడ్జ్‌తో రెండో స్లిప్‌లో మార్‌క్రమ్ చిక్కాడు. స్మిత్‌తో కలిసి లబుషేన్ (17) ఇన్నింగ్స్‌ను నిలబెట్టేందుకు ప్రయత్నించాడు. కానీ యాన్సెన్ అతడి ఆటను ఎక్కువసేపు సాగనివ్వలేదు. ఆఫ్‌స్టంప్ ఆవల బంతిని ఆడబోయిన లబుషేన్.. ఎడ్జ్‌తో వెరీన్‌కు క్యాచ్ ఇచ్చాడు. లంచ్‌కు ముందు ఆఖరి ఓవర్లో ప్రత్యర్థికి మరో షాక్ ఇచ్చాడు యాన్సెన్.అతడి బౌలింగ్‌లో లెగ్ సైడ్ బంతిని ఫ్లిక్ చేయాలనుకున్న హెడ్ (11).. వెరీన్ చేతికి చిక్కి వెనుదిరిగాడు. పూర్తి ఆధిపత్యంతో దక్షిణాఫ్రికా తొలి సెషన్‌ను ముగించింది. కానీ పుంజుకున్న ఆసీస్.. రెండో సెషన్లో ఒకే ఒక వికెట్ కోల్పోయింది. స్మిత్ ఆ జట్టును ఆదుకున్నాడు. దక్షిణాఫ్రికా పేసర్లను సమర్థంగా ఎదుర్కొన్న అతడు.. ఆల్‌రౌండర్ వెబ్‌స్టర్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. సాధికారికంగా ఆడిన అతడు.. వీలైనప్పుడల్లా బంతిని బౌండరీ దాటిస్తూ స్కోరు బోర్డును నడిపించాడు. వెబ్‌స్టర్ కూడా చక్కగా బ్యాటింగ్ చేశాడు. దీంతో ఆస్ట్రేలియా 146/4తో కోలుకుంది. కానీ భాగస్వామ్యం ప్రమాదకరంగా మారుతున్న దశలో పార్ట్ టైమ్ ఆఫ్‌స్పిన్నర్ మార్‌క్రమ్.. స్మిత్‌ను ఔట్ చేయడంతో దక్షిణాఫ్రికా ఊపిరిపీల్చుకుంది. ఆఫ్‌స్టంప్ ఆవల బంతిని కవర్‌డ్రైవ్ ఆడాలనుకున్న స్మిత్.. ఎడ్జ్‌తో యాన్సెన్‌కు దొరికిపోయాడు. వెబ్‌స్టర్‌తో అయిదో వికెట్‌కు అతడు 79 పరుగులు జోడించాడు. వెబ్‌స్టర్‌కు కేరీ (23) తోడు కాగా.. టీ విరామానికి ఆస్ట్రేలియా 190/5తో నిలిచింది. అప్పటికి వెబ్‌స్టర్ టెస్టుల్లో తన రెండో అర్ధశతకం పూర్తి చేశాడు. కాస్త మెరుగైన స్కోరు దిశగా సాగుతున్న ఆస్ట్రేలియా.. ఆఖరి సెషన్లో గతి తప్పింది. 5.4 ఓవర్లలోనే ఆఖరి అయిదు వికెట్లు చేజార్చుకుని, నిరాశగా ఇన్నింగ్స్‌ను ముగించింది. కేరీని బౌల్డ్ చేయడం ద్వారా 46 పరుగుల ఆరో వికెట్ భాగస్వామ్యాన్ని మహరాజ్ విడదీయగా.. కమిన్స్ (1), వెబ్‌స్టర్‌లను రబాడ పెవిలియన్ చేర్చాడు. లైయన్ (0)ను యాన్సెన్ బౌల్డ్ చేశాడు. స్టార్క్‌ను రబాడ ఔట్ చేయడంతో ఆసీస్ ఇన్నింగ్స్‌కు తెరపడింది.

డొనాల్డ్‌ను దాటిన రబాడ

అయిదు వికెట్లతో ఆస్ట్రేలియా పతనాన్ని శాసించిన రబాడ.. టెస్టుల్లో దక్షిణాఫ్రికా తరఫున అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్ల జాబితాలో నాలుగో స్థానానికి చేరుకున్నాడు. అతడు డొనాల్డ్ (72 టెస్టుల్లో 330 వికెట్లు)ను దాటేశాడు.. నాలుగో వికెట్‌ను చేజిక్కించుకున్నప్పుడు రబాడ.. డొనాల్డ్‌ను అధిగమించాడు. 71వ టెస్టు ఆడుతోన్న రబాడ ఖాతాలో ప్రస్తుతం 332 టెస్టు వికెట్లు ఉన్నాయి. స్టెయిన్ (439), షాన్ పొలాక్ (421), ఎన్తిని (390) అత్యధిక టెస్టు వికెట్లు తీసుకున్న తొలి ముగ్గురు దక్షిణాఫ్రికా బౌలర్లు. మరోవైపు రబాడ.. డబ్యూటీసీ ఫైనల్లో అయిదు వికెట్ల ఘనత సాధించిన రెండో బౌలర్‌గా కూడా నిలిచాడు. ఇంతకుముందు న్యూజిలాండ్ పేసర్ జేమీసన్ డబ్ల్యూటీసీ ఫైనల్లో అయిదు వికెట్లు పడగొట్టాడు.

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: ఉస్మాన్ ఖవాజా (సి) బెడింగ్‌హామ్ (బి) రబాడ 0బీ లబుషేన్ (సి) వెరీన్ (బి) యాన్సెన్ 17బీ కామెరాన్ గ్రీన్ (సి) మార్‌క్రమ్ (బి) రబాడ 4బీ స్మిత్ (సి) యాన్సెన్ (బి) మార్‌క్రమ్ 66బీ హెడ్ (సి) వెరీన్ (బి) యాన్సెన్ 11బీ వెబ్‌స్టర్ (సి) బెడింగ్‌హామ్ (బి) రబాడ 72బీ అలెక్స్ కేరీ (బి) మహరాజ్ 23బీ కమిన్స్ (బి) రబాడ 1బీ స్టార్క్ (బి) రబాడ 1బీ లైయన్ (బి) యాన్సెన్ 0బీ హేజిల్‌వుడ్ నాటౌట్ 0బీ ఎక్స్‌ట్రాలు 17 మొత్తం:



# వెబ్‌స్టర్ అద్భుతంగా ఆడాడు: రికీ పాంటింగ్

లార్డ్స్ వేదికగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్‌లో పోటీ పడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 212 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా జట్టు తొలి రోజు ఆటముగిసే సమయానికి 4 వికెట్లు నష్టపోయి 43 పరుగులు చేసింది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో బ్యా వెబ్‌స్టర్ ( టాప్ స్కోరర్‌గా నిలిచాడు. బౌలర్లు విజృంభిస్తున్న వేళ అతడు 72 పరుగులు చేశాడు. ఈ నేపథ్యంలో వెబ్‌స్టర్‌ను ఆసీస్ మాజీ క్రికెటర్ రికీ పాంటింగ్ () ప్రశంసించాడు. ఆసీస్ జట్టు లంచ్‌కు ముందు ట్రావిస్ హెడ్ (%ుతీఖుజఅం ںముఽం%) వికెట్‌ను కోల్పోయింది. అప్పుడు టీమ్ స్కోర్ 67/4గా ఉంది. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బ్యాటింగ్‌కు వచ్చిన వెబ్‌స్టర్ సమయోచితంగా ఆడి 92 బంతుల్లో 72 పరుగులు సాధించాడు. అతడి బ్యాటింగ్ ప్రదర్శన వల్లే ఆస్ట్రేలియా చెప్పుకోదగ్గ స్కోర్ చేయగలిగిందని రికీ పాంటింగ్ అభిప్రాయపడ్డాడు.

